క్లుప్తంగా

సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరులో బుధవారం జరిగే ఎంసీపీఐయూ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత గౌస్ రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సోమవారం అర్వపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య మాట్లాడారు. సభకు ఎంసీపీఐయూ శ్రేణులు, మేధావులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏశబోయిన సుధీర్, వేముల పెదనర్సయ్య, నల్లగొరి రమేష్, ఆంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : ఈ నెల 19న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో జరిగే ఎంసీపీఐయూ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కొత్తూరు గ్రామంలో ఆయన జ్ఞాపకార్థం స్థూపం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.

సుఖ ప్రసవాలపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి : తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవాలపై, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారిని డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్ సోమవారం అవగాహన కల్పించారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించబడ్డాయని, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు కావాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం అయిన వారికి కేసీఆర్ కిట్ అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

అర్వపల్లి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అర్వపల్లిలోని మహ్మదీయ మజీద్‌లో సోమవారం వివిధ గ్రామాల ముస్లింలకు తన సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ బి.అంజిరెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, దేవాలయ చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ హమీద్, కడారి నరేష్, ఉపసర్పంచ్ పి. ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు మామిడాల రాజలింగం, పెద్దయ్య, దావుల లింగయ్య, ప్రభు, పులిచర్ల కృష్ణమూర్తి, ఊషయ్య, యాదగిరి, లింగస్వామి, ముస్లిం సంఘం నాయకులు ఎండీ. నజీర్, ఎండీ. జహంగీర్, యాకూబ్, ఎండీ. అమీనుద్దీన్, జమాల్, సలీం, ఘణి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సూర్యాపేట రూరల్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్స్ ఇన్‌చార్జ్ డీఎస్పీ నాగభూషణం అన్నారు. షీ టీమ్స్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలు, పిల్లల భద్రత గురించి సోమవారం పీజీఎఫ్ కళాశాలలో పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ ఎస్‌ఐ సాయిరాం, షీ టీమ్ ఏఎస్‌ఐ పాండునాయక్, ఏఎస్‌ఐ ముత్తయ్య, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన అంబేడ్కర్ యుజవన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంపాల సంతోష్, తిప్పర్తి వీరస్వామి, గ్యార శ్రీకాంత్, వీరబోయిన మహేష్, గోగుల హరీష్, మధు, మహేష్, సాయి, చరణ్ తేజ్, కిశోర్, నిక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

సూర్యాపేట రూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షంలకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, నర్సింహ, సతీష్‌స్వామి, శ్రీనివాస్, సలీం, విక్రమ్, జ్యోతి, రేవతి, నిఖిల, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిశోర్



తుంగతుర్తి : ముస్లింలకు దుస్తులు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరి, తాటిపాముల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా పంటలకు గోదావరి జలాలు సమృద్ధిగా అందుతున్నాయని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్, సతీష్‌కుమార్, తాటిపాముల సర్పంచ్ ఎర్ర శోభాశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు కె.ప్రవీణ్, అంజయ్య, లక్ష్మయ్య, కిష్టునాయక్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ పిల్లల పెళ్లికి సహాయంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 26 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్ రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ఐకేపీల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని ప్రవంతి సతీష్, వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, ఏపీఎం ఆనంద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, సత్తయ్య, కన్నెబోయిన మల్లేష్, ఈరేటి అంజయ్య, పేరాల యాదగిరి, దేవరకొండ యాదగిరి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పుల్లగూరి వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, గుంటకండ్ల ముకుందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి రూ.20,000 అందజేత..

ఈటూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువతి చేపూరి శ్రావణి వివాహానికి సోమవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

తుంగతుర్తి : రైతులు పండించిన ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, సీఈఓ వెంకటేశ్వర్లు, నల్లు రామచంద్రారెడ్డి, పులుసు యాదగిరి, వెంకటనారాయణ, తునికి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ముస్లింకు ప్రభుత్వం నుంచి వచ్చిన రంజాన్‌తోఫా (గిఫ్ట్)ను సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, ఎంపీటీసీ చెరకు సృజనపరమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

అర్వపల్లి : మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, బోడ లింగయ్య, బండెల నరేష్, ఇరుగు వేణు, బుషిపాక వెంకన్న, మిర్యాల లక్ష్మయ్య, సైదులు, నాగరాజు, గంగరాజు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మద్దిరాల : ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్ రావు, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. పోలుమల్ల గ్రామానికి చెందిన శేరి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నందున మంజూరైన రూ.2లక్షల చెక్కును సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

నూతనకల్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సౌడమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల తొలగింపునకు కుట్ర



చివ్వెంల : మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నూతనకల్ : దేశంలో బడుగు, బలహీన వర్గాలు, దళితులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్లను తొలగించాలనే కుట్రకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. సోమవారం చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ రక్షణ యాత్రలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి రాంబాబు, కేవీపీఎస్ నాయకులు పోలెపాక నగేష్, బత్తుల తిరుమలేష్, శ్రీనివాస్, లింగయ్య అరవింద్, సైదులు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రాజ్యాంగ రక్షణకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి కోరారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర సోమవారం జాజిరెడ్డిగూడేనికి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దళితులకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అమలుకు నోచుకోవడం లేదని చెప్పారు. మనువాదాన్ని మట్టు పెడదాం-రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో చేపట్టిన రక్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి రాంబాబు, పిండిగ గోపి, ఉప్పల గోపి, కేవీపీఎస్ మండల నాయకులు కొమ్ము విజయ్, శిగ వెంకన్న, దేవరకొండ బాలయ్య, సర్దార్, దాసరి అనిత, కూరం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నాలు చేస్తోందని, దళితులందరూ ఐక్యంగా మనువాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. సోమవారం కేవీపీఎస్ రాజ్యాంగ రక్షణ యాత్రలో భాగంగా రెండో రోజు ఆత్మకూరు, నెమ్మికల్ దళితవాడల్లో జరిగిన సభలలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు యాతాకుల వెంకన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు ఈదయ్య, సైదులు, మల్లయ్య, సందీప్, నాగయ్య, జలగం భిక్షం, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రాజ్యాంగ రక్షణ యాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపర్చిన లౌకిక తత్వం, సామాజిక న్యాయాలను రక్షించుకునేందుకు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాట బాటపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రాంబాబు, వీరబాబు, ఉప్పల గోపి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



నూతనకల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్, పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక



సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి

నూతనకల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లింకు అందిస్తున్న రంజాన్ తోఫాను అందజేశారు. 17 గ్రామాల పరిధిలోని 108మందికి రంజాన్ తోఫాను అందజేశారు. గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, చూడి లింగారెడ్డి, పన్నాల రమామల్లారెడ్డి, లావుడ్యా సజ్జనాయక్, బొల్లెపల్లి అశోక్, కొంపెల్లి రాంరెడ్డి, మరాటి రామస్వామి, గుగులోతు శంకర్‌నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : గ్రామాల్లో మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలని జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావుకు, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి

సూర్యాపేట రూరల్ : అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, సూపరింటెండెంట్ లక్ష్మి, గోపి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఇబ్బందులు రాకుండా చూడాలి

ఆత్మకూర్ (ఎస్) : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మంచినీటి ఇబ్బందులు రాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. అధికారులు సమన్వయంతో ఏ ఒక్క గ్రామంలోనూ మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో ప్రస్తావించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, ఎంపీడీఓ మన్సూర్ నాయక్, తహసీల్దారు పుష్ప, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పేదలకు వరం



అర్వపల్లి : తిమ్మాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అర్వపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం తిమ్మాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవాణి, సర్పంచ్ పాలెల్లి సురేష్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్, కె.దశరథరామారావు, ఎస్ఎంసీ చైర్మన్‌లు తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, దేశిడి సందీప్‌రెడ్డి, జీడి సుందర్, జీడి మహేష్, అష్టమాల జిస్ట్ వేణు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. సోమవారం బండ్లపల్లిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు సోమలక్ష్మి, ఎంపీటీసీ ధరావత్ జమ్మిలాల్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సమతారాణి, లలిత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సరిత, వెంకటమ్మ, రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. సోమవారం దోసపహాడ్, నారాయణగూడెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాం రెడ్డి, సర్పంచ్‌లు దొంగరి సుధాకర్, మండలి మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి నాగయ్య, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వార్డు సభ్యులు

దురాజ్‌పల్లి : కోదాడ మండలం అడ్లూరు గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా పదవిలో ఉన్న ఉప సర్పంచ్ జట్టి లచ్చిరెడ్డిపై గ్రామ వార్డు సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని అమలు చేయాలని వార్డు సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్. వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. గత కొన్ని రోజుల క్రితం మెజార్టీ వార్డు సభ్యుల సంతకాలతో ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టగా అధికారులు విచారణ చేపట్టలేదని తెలిపారు. కలెక్టర్ స్పందించి అవినీతికి పాల్పడుతున్న ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటరమణ, సౌందర్య, మంగమ్మ, శాంతకుమారి, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేత



నాగారంలో శిక్షణ పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ జి.ముత్తయ్య

నాగారం : మహిళలు స్వయం ఉపాధిలో రాణించి ఆర్థికంగా ఎదగాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. యునైటెడ్ రూరల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కట్టు శిక్షణ కేంద్రంలో మూడు నెలల శిక్షణ పూర్తయిన మహిళలకు సోమవారం మండల కేంద్రంలో ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుంటకండ్ల ముకుందారెడ్డి, కన్నెబోయిన మల్లేష్, మొగుళ్ల అమరేందర్, రమేష్, కొనిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సాయి, యాదగిరి, సత్తయ్య పాల్గొన్నారు.

బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకే..

నాగారం : బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు 'బూత్ స్వశక్తికరణ అభియాన్' చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బూత్ నం.260లో కార్యకర్తలతో బూత్ స్వశక్తికరణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి 1000 మంది సభ్యులతో ఒక బూత్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పని విభజన చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి, మహిళా మోర్చా నాయకురాలు కడారి సుజాత, నాయకులు అనంతుల సోమేష్‌గౌడ్, మంగదుడ్ల రమేష్, వంగూరి మహేష్, బొబ్బలి భార్గవ్, సోముల యాకూబ్, బొబ్బలి కిరణ్, మంగదుడ్ల మల్లయ్య, రాజు, నరేష్ పాల్గొన్నారు.

18న నిరుద్యోగ భరోసా దీక్ష



సూర్యాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

భానుపురి : టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే నిరుద్యోగ భరోసా దీక్షను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబ శివ గౌడ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్‌లు కోరారు. సోమవారం నిరసన దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్య, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్ : అనంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తిరుమలగిరి : తాటిపాములలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్ పర్సన్



ఆత్మకూర్ (ఎస్) : ఇస్తాళ్లాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం, అన్నారం బ్రిడ్జి, అన్నారం, దోసపహాడ్, నాగులపహాడ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, చిట్టెపు నారాయణరెడ్డి, నాగార్జున, ఆర్ఐ స్వప్న, దంతాల వెంకన్న, సీఈఓ ఆలకుంట్ల సైదులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్ కోరారు. సోమవారం తాటిపాములలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, ఎపీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సర్పంచ్ శోభాశ్రీనివాస్, ఎంపీటీసీ ప్రవీణ్, అంజయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. సోమవారం రెడ్డిగూడెం, రాచంద్రపురం, కుంటపల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, ఏఓ వికాస్ పాటిల్, ఏపీఎం మైసయ్య, సర్పంచ్‌లు వెలుగు వెంకన్న, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఇస్తాళ్లాపురం సర్పంచ్ లావణ్య అన్నారు. సోమవారం ఇస్తాళ్లాపురం, పాతర్లపహాడ్, తుమ్మలపెన్‌పహాడ్, బోర్యతండాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఇందిర, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, సర్పంచ్‌లు మల్లయ్య, యల్లాచారి, లింగానాయక్, ఏపీఎం మంజుల పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతుల సంక్షేమం కోసం గ్రామగ్రామాన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. సోమవారం అడివెంల గ్రామంలో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కేంద్రాల్లో ధాన్యం అమ్మే రైతులకు మద్దతు ధర వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ పద్మవెంకటయ్య, పీఏసీఎస్ సీఈఓ ఎం. రామస్వామి, కేంద్ర నిర్వాహకుడు చిర్రబోయిన వెంకన్న, ఉపసర్పంచ్ ఎం.యాదగిరి, ఆర్ఐ కర్ణాకర్, తిరుమల్, ఎం.అంజయ్య, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

నూతనకల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాళ్లసింగారం, సోమ్లాతండా, యడవెల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చూడి లింగారెడ్డి, గుగులోతు శంకర్ నాయక్, లావుడ్యా నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, ఏపీఎం కర్ణాకర్, పన్నాల సైదిరెడ్డి, సీసీ సరస్వతి పాల్గొన్నారు.